తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం,29.04.2024 పేజీలు : 08
Follow :

రిజర్వేషన్ల రద్దు కాంగ్రెస్ పార్టీ

# విషప్రచారమే

- ఆరు గ్యారంటీల అమలుపై ప్రజల దృష్టిని మళ్లించేందుకు డ్రామాలు
- వారి మాయమాటలకు మోసపోవద్దు
- అబద్ధపు హామీలు నమ్మొద్దు
- బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్

## స్వదేశీ బీజేపీ.. విదేశీ కాంగ్రెస్

## రెండింటికీ జరుగుతున్న పోరాటమిది



**హుజురాబాద్, ఏప్రిల్ 28 (జనంసాక్షి):** స్వదేశీ భారతీయ జనతా పార్టీకి, విదేశీయుడు స్థాపించిన కాంగ్రెస్ పార్టీకి మధ్య ఎన్నికల పోరు జరుగుతోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. బీజేపీని నేరుగా ఎదుర్కొనే దమ్ము లేకనే కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీల్లో భయాందోళనలు సృష్టించి రాజకీయ లబ్ది పొందడానికి బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుంటూ విష ప్రచారం చేస్తోందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం హుజూరాబాద్ పట్టణంలోని గాంధీనగర్లో బండి సంజయ్ ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు. సందర్భంగా మీడియాతో బండి సంజయ్ మాట్లాడుతూవంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, వాటి దృష్టిని మళ్లించేందుకు ఆడుతున్న రాజకీయ డ్రామా అని విమర్శంచారు. రాజ్యాంగాన్ని తూ.చ తప్పకుండా అమలు చేసే పార్టీ బీజేపీ అని, ఎస్సీ, ఎస్టీ, రిజర్వేషన్లను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. మతపరమైన రిజర్వేషన్లకు రాజ్యాంగం వ్యతిరేకమైనప్పటికీ.. సుప్రీంకోర్టు తీర్పులను సైతం ధిక్కరించి ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేస్తున్న పార్టీ కాంగ్రెస్ అని మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యంగం ప్రకారం ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేసి, వాటిని ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు అగ్రవర్ణాల్లోని పేదలకు పంచి తీరుతామని ప్రకటించారు. రాజ్యాంగాన్ని మారుస్తామని కేసీఆర్ ప్రకటిస్తే కనీసం నోరు మెదపని కాంగ్రెస్ నేతలు అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించారన్నారు. అంబేద్కర్ ను ఓడించడంతో పాటు అంబేద్కర్ చనిపోతే ఆయన పార్థివ దేహాన్ని ఢిల్లీలో ఉంచకుండా ముంబయికి పంపించిన నీచమైన పార్టీ కాంగ్రెస్సేనని మండిపడ్డారు. మోదీ ప్రభుత్వ విజయాలను వివరిస్తూ, మళ్లీ మోదీయే అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మోదీ ప్రభుత్వ విజయాలను, ఎంపీగా చేసిన అభివృద్ధి, ప్రజా సమ ప్రస్తావిస్తూ, వీటిలో దాదాపు 80 శాతం భూభాగాలు ఆక్రమణకు గురైనట్లు డేటా సూచిస్తోందని వారు అంటున్నారు. ఆక్రమ

మిగతా 2లో..



వక్ఫ్‌బోర్డు ఆస్తులకు

# రక్షణకల్పిస్తాం

## ఆక్రమణలపై స్పందించిన రెవెన్యూ శాఖ



**బిచ్కుంద ఏప్రిల్ (జనంసాక్షి)** వక్ఫ్ బోర్డు ఆస్తులకు రక్షణ కల్పిస్తామని రెవెన్యూ శాఖ అధికారులు విలేకరులకు తెలిపారు. ఎన్నికలు ముగియగానే జాయింట్ సర్వేయర్ ద్వారా సర్వే చేస్తామని పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని బిచ్కుంద మండలకేంద్రంలోనే గాకుండా శాంతాపూర్, పుల్కల్, హజ్గుల్ ఖద్గాం, వాజిద్నగర్ వంటి గ్రామాల్లోనే గాకుండా వివిధ మండలాల వారీగా వక్ఫ్ బోర్డు ఆస్తులకు రక్షణ కరువైంది. ఈ ఆస్తులకు రక్షణ కల్పించడానికి ముస్లిం నాయకులు ముందుకు రావాలి. బిచ్కుంద వంటి కొన్ని మండలాల్లో ముస్లిం నాయకులు లేకుండా ఉంటే ప్రభుత్వ అధికారులే స్పందించి వక్ఫ్ బోర్డు ఆస్తులకు రక్షణ కల్పించాలి. వాస్తవమేమిటంటే, వివిధ ప్రభుత్వాలు వక్ఫ్ ఆస్తులను రక్షించడంలో సీరియస్‌గా లేకుండే. వక్ఫ్ బోర్డులు రాజకీయ పునరావాస ప్రదేశంగా మారాయి. వక్ఫ్ సంస్థల నిర్వహణను విమర్శించే వారికి వక్ఫ్ సంస్థల ముతవల్లి (మేనేజర్) చాలా తేలికైన లక్ష్యం కాదు. ముతవల్లి సభ్యసమాజం కోసం ఆ ఆస్తులకు రక్షణ కల్పించకుండా ఆ భూములకు తానే యజమాని అన్నట్టుగా భావించి పట్టాలు చేసుకుంటున్నారు. చేసుకొని అమ్మకాలు చేస్తున్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని జనాలు తెలిపారు. వక్ఫ్ ఆస్తుల విపరీతమైన ఆక్రమణలను

మిగతా 2లో..

## కార్మికులకు శిక్షణ తరగతులు ఎంతో దోహాద పడుతాయి

కార్మిక చట్టాలు, సంక్షేమం అవగాహన వచ్చి సంస్థ మనుగడకు దోహదం

ట్రేడ్ యూనియన్ శిక్షణా తరగతుల్లో ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

**గోదావరిఖని, ఏప్రిల్ 28 (జనంసాక్షి):** కార్మిక చట్టాలు, సంక్షేమం, సంస్థ మనుగడ కోసం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆద్వర్యంలో కార్యకర్తలు తర్ఫీదు పొందేందుకు ట్రేడ్ యూనియన్ శిక్షణా తరగతులను సింగరేణి వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం గోదావరిఖని ఎల్లంద్ క్లబ్ లో ప్రారంభమైన శిక్షణా తరగతుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో గుర్తింపు సంఘం గా ఏఐటియుసి గెలిచిన తర్వాత సంస్థ లో పాత తరం కార్మికులు పదవీ విరమణ పొందిన తరువాత నూతనంగా యువ కార్మికులు అపాయింట్మెంట్ అవడంతో కార్మిక సంఘం అంటే ఏమిటి, కార్మిక చట్టాలు, కార్మిక సంక్షేమ పథకాల అమలు, సంస్థ మనుగడ కోసం వారికి తర్ఫీదు నివ్వాలనే, అవగాహన కోసం శిక్షణా తరగతుల్లో నిపుణులతో బోధించడం జరుగుతుందని ఆయన అన్నారు. కార్మిక హక్కుల సాధన కోసం, సాధించుకున్న హక్కుల ను అమలు చేసే విధానం లో యాజమాన్యంతో

మిగతా 2లో..






## మోదీ సభకు ముమ్మర ఏర్పాట్లు

ఏర్పాట్లు పర్యవేక్షించిన ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి

**బిచ్కుంద ఏప్రిల్ (జనంసాక్షి)** జహీరాబాద్ నియోజకవర్గం అందోల్ అల్లదుర్గలో రేపు నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచారం నిమిత్తం సభ ఏర్పాటు ముమ్మరంగా జరుగుతున్నాయి. పార్లమెంట్ సభ్యుడు బీబీ పాటిల్ గెలుపు కోసం ఆ పార్టీ సభ్యులు ప్రత్యేక దృష్టి సారించారు. గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీబీ పాటిల్ అన్నారు. ఈ ఏర్పాట్లను కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండేలా లక్ష్మినారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, సంగప్ప తదితరులు ఉన్నారు.

# జప్తు చేసిన నగదు విడుదల

పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి,ఏప్రిల్ 28(జనంసాక్షి) :** పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 6 లక్షల 62 వేల 92 రూపాయ లను జప్తు చేసి, వీటిలో 92 లక్షల 46 వేల 402 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 9 లక్షల 85 వేల 850 రూపాయలు సీజ్ చేయడం జరిగిందని, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 6 లక్షల 81 వేల 830 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి 3 లక్షల 8 వేల 990రూపాయలు విడుదల చేశామని అన్నారు.పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 10 లక్షల 5 వేల 500 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి పూర్తి స్థాయిలో సీజ్ చేసిన సొమ్ము విడుదల చేశామని, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 25 లక్షల 66 వేల 710 రూపాయలు నగదు, 28 వేల 600 రూపాయల విలువ గల 80 చీరలు సీజ్ చేయగా, సరైన ఆధారాలు పరిశీలించి 25 లక్షల 9 వేల 710 రూపాయలు, 80 చీం˘లను విడుదల చేశామని తెలిపారు.చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 5 లక్షల 49 వేల 200 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 37 లక్షల 45 వేల 272 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 11 లక్షల 27 వేల 730 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలు పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో ఇప్పటివరకు ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న తనిఖీలలో భాగంగా సీజ్ చేసిన నగదు కోటి 6 లక్షల 62 వేల 92 రూపాయలలో సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ 92 లక్షల 46 వేల 402 రూపాయలను విడుదల చేసినట్లు, సరైన ఆధారాలు సమర్పించని కారణంగా 14 లక్షల 15 వేల 690 రూపాయలు విడుదల చేయలేదని ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వేములవాడ ఏప్రిల్ 28 (జనంసాక్షి)**

వేములవాడ పట్టణ విలీన గ్రామమైన శాత్రాజ్ పల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో 2006-2007 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్తమ్మ సభ అధ్యక్షురాలు గా వ్యవహరించారు.ముందుగా పూర్వ విద్యార్థిని ,విద్యార్థులు వారి వారి మధుర జ్ఞాపకాలు, అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఎంఈఓ నందగిరి రాజేందర్ శర్మ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. స్నేహితులను కలిస్తే మానసిక ప్రశాంతత కలుగుతుందని పాత స్నేహితులను కలిస్తే చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తాయని కాసేపు సరదాగా గడిపితే మానసిక ఆరోగ్యం చాలా మెరుగుపడుతుందని అన్నారు, విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రయోజకులుగా కావాలని వారు సూచించారు. శాత్రాజ్ పల్లి లో పూర్వ ఉపాధ్యాయులు సూర్యనారాయణ,కిషన్, అరుణ, శ్రీనివాస్, ఆనందచారి ,వెంకటరమణ ,భాస్కర్, మంజుల, రాంప్రసాద్ లో పాల్గొన్నారు,అనంతరం ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మమత, ఆకాంక్ష, పద్మ, స్వప్న, గౌతమి, రజిత, శారద, ఆమని, నరేష్, సంతోష్, శివ, ప్రమోద్, కిషన్, శ్రవణ్, వెంకటేష్, పరశురాములు ,బాబు, అంజాద్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో ఘనంగా గౌడ కులస్తుల పోచమ్మ బోనాలు



**ఎడపల్లి, ఏప్రిల్ 28 (జనంసాక్షి):**

ఎడపల్లి మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం ఉత్సవంలో భాగంగా ఆదివారం గౌడ కలుస్తులు పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు.డప్పు వాయిద్యాలతో మహిళలు, గౌడ కుల ప్రతినిధులకు తీసుకెళ్లి పోచమ్మ ఆలయంకు చేరుకు న్నారు. సాంప్రదాయపద్ధంగా ఎంతో ఘనంగా మహి ళలు బోనాలు ఎత్తుకొని ప్రతి ఇంటి నుండి పోచమ్మ ఆలయం వరకు చేరుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గౌడ కులస్తులు మొక్కులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నటరాజ్ గౌడ్, రవి గౌడ్, అశోక్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, ఎల్లాగౌడ్, నర్సాగౌడ్. కె. నాగ గౌడ్. ఆర్. స్వామి గౌడ్. ఎస్. సతీష్ గౌడ్. డి. భూమాగౌడ్, శేఖర్ గౌడ్, కె. మల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకులు ప్రచారం

**చొప్పదండి (జనంసాక్షి):** మండలంలోని మంగళపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ ను గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని పలు వీధులలో ,వ్యవసాయ పొలాల వద్ద రైతుల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వెల్మనాగిరెడ్డి, ఏనుగు స్వామి రెడ్డి ,గాండ్ల లక్ష్మణ్ ,వెల్మ జగన్ రెడ్డి, వేణు, తదితరులు ఉన్నారు.



# ప్రశాంతంగా ఆర్‌జెసి, ఆర్‌డిసి ప్రవేశ పరీక్ష

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

**పెద్దపల్లి, ఏప్రిల్ 28(జనంసాక్షి) :** పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన మహాత్మ జ్యోతి బా పూలే రెసిడెన్షియల్ జూనియర్, డిగ్రీ కళాశాల ప్రవేశ పరీక్షలను ఆదివారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తనిఖీ చేశారు.మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ జూనియర్, రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు నిమిత్తం నిర్వహిస్తున్న కామన్ ఎంట్రెన్స్ పరీక్షను పెద్దపల్లి జిల్లాలో 5 పరీక్షా కేంద్రాలలో నిర్వహించినట్లు, 1263 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షలకు రిజిస్టర్ చేసుకోగా, 1140 మంది విద్యార్థులు ఆదివారం నిర్వహించిన పరీక్షలకు హాజరయ్యారని, 123 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని అదనపు కలెక్టర్ తెలిపారు.పరీక్షలు సజావుగా నిర్వహణకు ప్రతి పరీక్ష కేంద్రం వద్ద డిపార్ట్మెంట్ అధికారులు, చీఫ్ సూపరిండెంట్లను నియమించి పారదర్శకంగా పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రిజర్వేషన్ల రద్దు.. విషప్రచారమే

స్యలపై చేసిన పోరాటాలతో కూడిన కరప త్రాలను ఇంటింటికీ పంపిణీ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏనాడూ ప్రజల కోసం పనిచేయలేదు. ప్రజలు కష్టాల్లో ఉంటే భరోసా ఇవ్వలే. బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ ఏనాడూ జనం గురించి పట్టించుకోలేదన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, అసెంబ్లీ ఇన్చార్జి మాడ గౌతమ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, నాయకులు గంగిశెట్టి ప్రభాకర్,యాంసాని శశిధర్,సబ్బని రమేష్, ఒడ్నాల విజయ్, రావుల వేణు, బింగి కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

### కార్మికులకు శిక్షణ తరగతులు దోహద పడుతాయి.

ఎలా వ్యవహరించాలి తదితర అంశాలపై శిక్షణా తరగతుల్లో కార్యకర్తలకు వివరించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా సమాజ పరిణామ క్రమం- మార్క్సిస్టు మూల సూత్రాలు అనే అంశంపై ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యుం.డి.యూసుఫ్, మేడే విశిష్టత -కార్మక వర్గం ఎదుర్కొంటున్న సవాళ్లు నాయకత్వ లక్షణాలు, కార్మిక చట్టాలు, కోడులు -నష్టాలు అనే అంశాన్ని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నర్సింహా రావు, సింగరేణి లో హక్కుల సాధన, పోరాటాలు, యూనియన్ గురించి యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, రిటైర్డ్ కార్మికులకు బెనిఫిట్స్, మైన్స్ రూల్స్, స్టాండింగ్ ఆర్డర్స్ అనే అంశంపై సింగరేణి రిటైర్డ్ డిజిఎం డి.శ్యాంసుందర్ రెడ్డి, ఆరోగ్య సమస్యలు నివారణ పై డాక్టర్ సుమన్ లు బోధించారు.యాస శ్రీనివాస్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా, సందేశాన్ని ఇచ్చిన వారిలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, నాయకులు మాదన మహేష్, సంకె అశోక్, బోగ సతీష్ బాబు తో పాటు ఆయా గనులు, డిపార్ట్మెంట్లు, ఓసిపి 5 లకు చెందిన పిట్ కార్యదర్శులు, ఆఫీసు బేరర్సు మరియు మైన్స్, సేఫ్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

వీణవంక ఏప్రిల్ 28 (జనం సాక్షి) వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంనూతనంగా నిర్మించిన గౌడ కులస్తులు జరుపు కుంటున్న పండుగ సందర్భంగా ఆదివారం రోజున పోతిరెడ్డిపల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో గౌడ కులస్తులు పోచమ్మ తల్లి బోనాలు గౌడ కులస్తుల మహిళలు డబ్బు చపులు.మధ్య అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించుకున్నారు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు సమర్పించుకున్నారు ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు మహిళలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి,ఏప్రిల్ 28(జనంసాక్షి) : కాల్వశ్రీరాంపూర్ మండలకేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం మాజీ జడ్పీటీసీ లంక సదయ్య కూతురు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్దపల్లిమాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, అదేవిధంగా పెగడపల్లి ఎంపీటీసీ సుఖం నిర్మలు మల్లారెడ్డి మనుమరాన్ల నూతన వస్త్రాలంకరణ లో,ఎలిగేడు మండలం ముప్పిరి తోట మాజీ సర్పంచ్ పెద్దోళ్ళు ఐలయ్య కూతురు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పలువురు బీ ఆర్ ఎస్ నాయకులు ,కార్యకర్తలు ,పాల్గొన్నారు.

## బిజెపి ఇంటింటా ప్రచారం

**ముస్తాబాద్ (జనంసాక్షి):**ముస్తాబాద్ మండల పోతుగల్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటి ఇంటికి వెళ్ళి ప్రచారం చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో ఇన్చార్జ్ గా విచ్చేసిన మండల ప్రధాన కార్యదర్శి బాద నరేష్, నామాపూర్ గ్రామ ఉప సర్పంచ్ తిరుపతి యాదవ్ హాజరై మన ప్రియతమ ప్రధాని నరేంద్రమోడీ ఇస్తున్న సంక్షేమ పథకాలు అలాగే బండి సంజయ్ కుమార్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి వారి అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుపైన వేయాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పోతుగల్ శక్తి కేంద్రం ఇన్చార్జ్ చీకోటి మహేష్,కోల కృష్ణగౌడ్, బూత్ అధ్యక్షులు నాంపల్లి కనుకయ్య, అన్నమేని రంజిత్, లింగంపల్లి వెంకటేష్,బొల్లు వినయ్,రాజు,కమల్,తేజ, మధు,మనోజ్,నవీన్, ఆకాష్, వరుణ్ తేజ్, రాకేష్,అభి,నవీన్,మల్లేశం పాల్గొన్నారు

## చలివేంద్రం ఏర్పాటు

వీణవంక, ఏప్రిల్ 28 (జనం సాక్షి )వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికిచెందిన గోనెల సిరివెన్నెల 18వ జన్మదినం పురస్కరించుకొని అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో మావోల్ల యాదిలో మృతి చెందిన అయినటువంటి గ్రామానికి చెందిన రాయణవేణి మల్లయ్య. మల్లమ్మ.కనుకయ్య .మేకల రాజిరెడ్డి. ముద్దసాని చెన్నమల్లు. గోనెల ముత్తయ్య. సాయిలు.వెంకటస్వామి.పోచమ్మ.కొలిపాక మల్లయ్య. జ్ఞాపకార్థం చలివేంద్రం ఆదివారం ఏర్పాటు చేశారు అనంతరం వచ్చినటువంటి పెద్దలకు.గ్రామ ప్రజలకు రాగి జావా వితరణ అందించారు గ్రామ మాజి సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి.హుజురాబాద్ డివిజన్ సాంస్కృతిక సంస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు తాండ్ర శంకర్.వీణవంక మండల అధ్యక్షులు గడ్డం నారాయణ గౌడ్. గౌరవ అధ్యక్షులు కొలిపాక రామస్వామి.కరీంనగర్ జిల్లా పెరిక సంఘం కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్. అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు.వీణవంక మండల సాంస్కృతిక సంస్థల కళాకారులు సమైక్య ప్రధాన కార్యదర్శి కవి గాయకులు తెలంగాణ ముదిరాజ్ జేఏసీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుల తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## కొండ పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ చేసిన నరసింహ యాదవ్

**పెద్దపల్లి,ఏప్రిల్ 28(జనంసాక్షి) :**

జూలపల్లి మండల కేంద్రంలో గల కొండ పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ చేసి,ముగ్గు పోసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, జూలపల్లి మాజీ సర్పంచ్ నరసింహ యాదవ్ ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లోక రవీందర్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ గుమ్మడి శంకరయ్య,మెండే రాజయ్య,దారవేణి పోచాలు,కామల్ల లచ్చయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరికొండ కొమురయ్య,చింతమల్ల రాములు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద వశాత్తు బావిలో పడి మహిళ మృతి

**వేములవాడ గ్రామీణం (జనంసాక్షి):**



వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామ శివా రులో వ్యవసాయ బావి లో పూడిక తీసే క్రెన్ ని నడిపే ఫాజుల్ నగర్ కి చెందిన మహిళ దండుగుల మల్లవ్వ (70) క్రెన్ తో సహా బావిలో పడి మరణించినది. ఈ సంఘటన పై వేములవాడ రూరల్ ఎస్ ఐ మారుతీ తెలిపిన వివరాల ప్రకారం ప్రతీ రోజు లాగే క్రెన్ ని నడిపే మల్లవ్వ ఆదివారం రోజు కూడా వట్టెంల శివారులో వ్యవసాయ బావి వద్ద తన కుమారుడు కొమురయ్య, కోడలు గంగమణి, మేడుదుల దేవయ్య లో కలిసి పూడిక తీత పని చేస్తుండగా క్రెన్ ఒక్కసారి గా ప్రమాద వశాత్తు బావిలో పడి పోగా క్రెన్ నడిపే మల్లవ్వ కు బలమైన గాయాలు కాగా అక్కడిక్కడే మరణించినది అని కొడుకు కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ ఐ మారుతీ తెలిపారు.

## వక్ఫ్ బోర్డు ఆస్తులకు రక్షణ కల్పిస్తాం

ణల తొలగింపు దుర్భరం అటుంచితే సర్వేలు చేయడానికి సైతం ప్రభుత్వం వెనుకడుగు వేస్తోంది. ఈ ఆస్తులకు రక్షణ కల్పించాలని సేవలు చేసిన వారికి, పేదవారికి గతంలో ముతవల్లిగా నియామక పత్రాలు అందజేశారు.ఆ నియమాలను రద్దు చేసి ఇస్లాం సమాజ సేవ చేసేవారికి, అర్హులైన వారికి ముతవల్లిగా నియామక పత్రాలు అందజేయాలని కోరుతున్నారు. అప్పుడే వక్ఫ్ బోర్డు ఆస్తులకు రక్షణ ఉంటుందని తెలుపుతున్నారు. ఇక కబ్జాకు గురైన భూములు ప్రభుత్వ ఆధీనంలో చేసుకోవడానికి రెవెన్యూ శాఖ అధికారులు, వక్ఫ్ బోర్డు అధికారులు రంగంలోకి దిగాలని, కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు

### సాయిలు కుటుంబాన్ని పరామర్శించిన చక్రధర్ రెడ్డి

ముస్తాబాద్ (జనంసాక్షి):మండల కేంద్రంలోని సాయిలు యాక్సిడెంట్ లో చనిపోయిన సాయిలు కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు చక్రధర్ రెడ్డి ఆ యొక్క కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకుంటామన్నారు ,ప్రభుత్వానికి 33 సంవత్సరాలు సేవలందించారు సేవలను గుర్తు చేశారు, ఆయన వెంట పార్టీ సీనియర్ నాయకులు, దీటీ నరసింహులు, రంజాన్ రమేష్, బండి శ్రీకాంత్, ఉన్నారు



## అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 28(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని పూసాల లో అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలను పద్మశాలి పెగడ వంశీయులు కనుల పండుగగా నిర్వహించారు. పద్మశాలి పెగడ వంశీయుల ఆరాధ్య దైవం అయిన ఎల్లమ్మ తల్లి పట్నాల కార్యక్రమంలో భాగంగా మూడు రోజుల వేడుకలలో భాగంగా ఆదివారం పోచమ్మ తల్లి బోనాలతో ఎల్లమ్మ తల్లి పట్నాల కార్యక్రమాన్ని ప్రారంభించారు ఉదయం ఇంటికో బోనంతో పుర వీధిలో గుండా డప్పు చప్పుడు బైండ్ల పూజారుల ఆటపాటలతో ఉత్సాహంగా ఉల్లాసంగా సాగింది పోచమ్మ బోనాలు. ఎల్లమ్మ తల్లి దేవాలయం నుండి మహిళలు తలపై బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి నూతనంగా ఏర్పాటు చేసిన నాభి శీల బొడ్రాయి నుండి ర్యాలీ పోచమ్మ దేవాలయానికి చేరుకుంది దేవాలయంలో పట్నం వేసి బైండ్ల పూజారులు వేడుకలు నిర్వహించారు అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పెగడ వంశస్థులు బంధుమిత్రులు పలువురు పాల్గొన్నారు.

### పట్టణంలోని శాస్త్రీనగర్ లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ తరుపున ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే విజయ రమణారావు

### ఆగస్టు 15వ తేదీన రైతు రుణ మాఫీ

### ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 28(జనంసాక్షి) :** సుల్తానాబాద్ పట్టణం, శాస్త్రి నగర్ లో ఆదివారం పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి గడ్డం వంశీకృష్ణ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో హామీ ఇచ్చిన గ్యారంటీ పథకాలను చిత్త శుద్ధితో అమలు చేస్తుందో ఈ పార్లమె ంటు ఎన్నికలలో శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మన కోసం 5 న్యాయ గ్యార ంటీలను ప్రవేశపెట్టారని వాటిని కూడా కేంద్రంలో మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తప్పకుండా అమలు చేస్తుంది అని అన్నారు. పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతితో, అధిక ధరలతో నిరుద్యోగ ంతో ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పార్లమెంటు పరిధిలో గడ్డం వంశీ కృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలందరి కోరారు. మళ్ళీ తిరిగి ఇందిరమ్మ రాజ్యం రావాలంటే మే 13 వ తేదీన హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో రైతులందరిని తరుగు, తాలు పేరిట నట్టేట ముంచారని కానీ మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తరుగు పేరిట నిలువు దోపిడీ అనేది లేకుండా, వడ్ల కటింగ్ లేకుండా రైతులందరికీ మేలు చేశామని ఈ సందర్భంగా తెలియజేశారు. బి.ఆర్.ఎస్ బిజెపి పార్టీల ప్రజలందరూ మే 13వ తేదిన ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్తారని అన్నారు.


### కాంగ్రెస్ పార్టీలో చేరికలు :

సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో ఆదివారం రోజున పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ తాజా మాజీ సర్పంచ్ ఏరుకొండ రమేష్ వారితో పాటు కందునూరిపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ పన్న ల స్వరూప తిరుపతి, నారాయణరావుపల్లి గ్రామానికి చెందిన ఎక్సైజ్ పదవి విరమణ పొందిన,సి. ఐ పొన్నం నారాయణ గౌడ్ , చిన్నబొంకూరు గ్రామానికిచెందిన ఆర్.ఎం.పి వైద్యులుచారీ వారితో పాటు 100 మంది బి.ఆర్.ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ గెలుపు కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే విజయ రమణారావు కోరారు. ఈ కార్యక్రమంలో అంతటి అన్నయ్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు, గొల్లపల్లి మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నేత బండారి రమేష్, ఏ గోలపు అబ్బయ్య గౌడ్, గాజుల రాజమల్లు,సాయిరి మహేందర్, పన్నాల రాములు, ధన నాయక్ దామోదర రావు, బిరుదు కృష్ణ, చింతల రాజు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ యాదవులకు ఏం చేసింది


### గతంలో యాదవులకు చరిత్ర ఉంది అది కనుమరుగు చేసింది అంటే బిజెపి, కాంగ్రెస్ పార్టీలు

### ఏ బి ఐ ఎం యూత్ ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్



**పెద్దపల్లి,ఏప్రిల్ 28(జనంసాక్షి) :** జిల్లా యాదవ యువత ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి యాదవ ఏ బి ఐ ఎం యూత్ ప్రధాన కార్యదర్శి ,మారం తిరుపతి యాదవ్ హాజరై మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కి తమ మద్దతు ఉంటుందని పెద్దపల్లి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించడానికి తమ యువత ప్రతి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తారు అన్నారు. యాదవులను ఏ పార్టీ అయితే గుర్తిస్తదో ఆ పార్టీకి తమ మద్దతు ఉంటుందని అన్నారు. ప్రత్యేక తెలంగాణలో భాగంగా యాదవులు కీలకంగా పని చేశారని. తెలంగాణ ఏర్పాటు అనంతరం తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజల కొరకు కొన్ని పథకాలు తీసుకువచ్చినారు అందులో భాగంగానే తెలంగాణ యాదవులకు గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టారని. మొదటి విడతలో అర్హులైన యాదవులకు అందరికీ గొర్ల యూనిట్లు పంపిణీ తెలంగాణలో జరిగిందని. రెండో విడతలో కొంత అవకతవకలు, అవినీతి ఆరోపణలు జరిగినప్పటికీ రెండో విడతకు నోచుకోని యాదవులకు మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి,కాంగ్రెస్ మేనిఫెస్టోలో గొర్రెల పంపిణీ పై రెండు లక్షలు నగదు బదిలీ చేస్తామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం గొర్రెల పంపిణీ మాట మర్చిపోయారని, అప్పుడు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటేయొద్దన్న అని చెప్పిన కూడా కొంతమంది కాంగ్రెస్కు ఓటేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం యాదవులకు కార్పొరేషన్లు తీసుకువస్తామని చైర్మన్ ను నియమించలేదు కార్పొరేషన్ లో ఎవరికి యాదవులకు పదవులు దక్కలేదని మండిపడ్డారు. అప్పటి తెలంగాణ గవర్నమెంట్ లో ఐదుగురు ఎమ్మెల్యే అభ్యర్థులు గెలిచారన్నారు. ఒక రాజ్యసభ 10 దక్కిందన్నారు. యాదవులను ఏ పార్టీ గుర్తించిన అంతకన్నా రెట్టింపు యాదవులు పనిచేస్తారన్నారు. ఇప్పుడు జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మరల తప్పు చేయకుండా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థులకు ఓట్లు వేయాలని యాదవులకు సూచించారు. పెద్దపల్లిలో బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వరుని భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో. అట్ల సాగర్ యాదవ్, మేకల మధు యాదవ్. రాజేష్ యాదవ్, బత్తుల లింగయ్య యాదవ్, వెంకటేష్ యాదవ్, శ్రీకాంత్నవీన్ యాదవ్, సురేష్ యాదవ్, రాజ్ కుమార్ యాదవ్, మనోజ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీలో చేరిన ప న్నల తిరుపతి, ఏరుకొండ రమేష్ గౌడ్



**సుల్తానాబాద్,ఏప్రిల్ 28(జనంసాక్షి) :** మండలంలోని కందునూరు పల్లి, చిన్న కల్వల, మాజీ సర్పంచులు ఏరుకొండ తిరుపతి, పన్న ల స్వరూప తిరుపతి, ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామరాజు సమక్షంలో, శాస్త్రి నగర్ , లో జరిగిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను గెలిపించాలని ప్రచారం నిర్వహించిన అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే విజయరామరావు వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరామనారావు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ విజయానికి కృషి చేయాలని సూచించారు. నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన పన్న ల తిరుపతి, ఏరుకొండ రమేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక బదలీ

### బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు




**సుల్తానాబాద్,ఏప్రిల్ 28(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి గా పనిచేసి మేడ్చల్ జిల్లా కూకట్ పల్లి రెండవ అదనపు 13వ మెట్రో పాలిటన్ కోర్టు కు బదిలీ పై వెళ్లిన జడ్జి జి.ఎస్.ఎల్ ప్రియాంకకు శనివారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో జడ్జి ప్రియాంక మాట్లాడుతూ సుల్తానాబాద్ కోర్టు లో సంవత్సరం ఆరు నెలలుగా జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేసి లోక్ అదాలత్ ల ద్వారా ఇరు వర్గాలకు సమన్యాయం అందించి కేసులను పరిష్కరించడం సంతృప్తినిచ్చిందని, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించబడ్డాయని అన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు జడ్జి ప్రియాంక ను పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక బహుకరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏపీపీ శ్యాం ప్రసాద్ రావు, ఏజిపి మేకల తిరుపతిరెడ్డి, న్యాయవాదులు టీ.కే.సత్యనారాయణ, ఆవుల లక్ష్మీరాజం, పబ్బతి లక్ష్మీకాంతరెడ్డి, ఆకారపు సరోత్తం రెడ్డి, భూసారపు బాలకిషన్ ప్రసాద్, మాదూరి ఆంజనేయులు, వోడ్నాల రవీందర్, పెగడ శ్యాం సుందర్, అవునూరి సత్యనారాయణ, దూడం అంజనేయులు, బోయినీ భూమయ్య, ఆవునూరి సత్యనారాయణ, కోడం అజయ్, సామల రాజేంద్రప్రసాద్, ఆవుల శివకృష్ణ, చిలుక ఆనంద్, చీకటి సంతోష్, మల్యాల కరుణాకర్ తో పాటు పలువురు న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఇంటింటా నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారం



**శంకరపట్నం, ఏప్రిల్ 28(జనం సాక్షి):**కరీంనగర్ ఎంపీ బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ప్రజా నాయకుడని ప్రజా సమస్యల కోసం పోరాడితే గత బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ 100 కేసులు పెట్టి నిర్బంధించారని రెండోసారి ఎంపీ గా బండి సంజయ్ నీ ఆదరించి గెలిపించాలని మానకొండూర్ నియోజకవర్గ ప్రజలను బిజెపి పార్టీ ఇన్చార్జ్ కోమల ఆంజనేయులు కోరారు. ఆదివారం కరీంనగర్ జిల్లా, మానకొండూరు నియోజకవర్గం, శంకరపట్నం మండలంలోని మొలంగూర్, కరీంపేట్ గ్రామాల్లో ఇంటింటా నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత పదివేల కాలంలో దేశాన్ని అభివృద్ధి పరిచి, ప్రపంచ పటంలో ముందు ఉంచారని, ప్రపంచ దేశాలు భారత వైపు చూస్తున్నాయని, పేద బడుగు బలహీన వర్గాల తో పాటు అన్ని మతాల వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యునిగా గత ఎన్నికల్లో గెలిపించినా కరీంనగర్ నియోజకవర్గ ప్రజలకు బిజెపి పార్టీ ఎంపీ అయిన బండి సంజయ్ ఐదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం నుండి వేలాది కోట్ల రూపాయలను తీసుకువచ్చి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వము ప్రజా సమస్యలపై పోరాడిన ఎంపీ బండి సంజయ్ పై 100 కేసులకు పైన అక్రమ కేసులు పెట్టి నిర్బంధించిన ఘటనలు ఉన్నాయని ప్రజా సమస్యల పోరాటంలో ముందున్న ఎంపీ, బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ని కరీంనగర్ ఎంపీగా రెండోసారి ఎంపీగా గెలిపించి పార్లమెంటుకు పంపాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జి లు, రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ దండు కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి దాసారపు నరేందర్, బూత్ అధ్యక్షులు ,బూత్ కోఆర్డినేటర్లు, బిఎల్ఓలు నాయకులు, కార్యకర్తలు తుమ్మరాజు,గోల్కొండ అశోక్, మాచర్ల కుమార్, రాసమల్ల శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు నేత సామల మల్లేశం మృతి పలువురు నాయకుల నివాళి



**రాజన్న సిరిసిల్ల బ్యూరో. ఏప్రిల్ 28. (జనంసాక్షి).** భారత కమ్యూనిస్టు పార్టీ సిరిసిల్ల ప్రాంత సీనియర్ నాయకులు సామల మల్లేశం (78) ఆదివారం ఉదయం ఆయన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. నాలుగు దశాబ్దాలుగా సిరిసిల్ల ప్రాంతంలో కార్మిక నాయకుడిగా అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు. బీడీ, చేనేత రంగ కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు చేపట్టారు. కడదాకా కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా సిరిసిల్ల ప్రజల ఆదరణ పొందారు. మల్లేశంకు భార్య శ్యామల, ఇద్దరు కుమార్తెలు ఓ కుమారుడు ఉన్నారు. సామల మల్లేశం మృతి పట్ల పలువురు పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కే కే మహేందర్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. సిరిసిల్ల శాసనసభ్యులు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, జిల్లా కార్యదర్శి తోట ఆగయ్య పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి మల్లేశం మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ నివాళులు అర్పించి కుటుంబానికి సానుభూతి తెలిపారు.సిపిఐ రాష్ట్ర నాయకులు మర్రి వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి గుంటి వేణు, పలురు సిపిఐ అనుబంధ సంఘాల నాయకులు మల్లేశం మృతదేహానికి ఎర్ర జెండా కప్పి నివాళులు అర్పించారు. మల్లేశం మృతి కార్మిక వర్గాన్ని తీరనిలోటని సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి ఒక ప్రకటనలు తెలిపారు. వివిధ ప్రజా సంఘాలకు చెందిన నాయకులు మల్లేశం మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.



# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

## మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్



**గోదావరిఖని, ఏప్రిల్ 28, (జనం సాక్షి):** రామగుండం నియోజక పరిధి గుడి పల్లి జయ్యారం గ్రామాల్లో రైతులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీ లించారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో రైతులను మభ్యపెట్టి కల్లబొల్లి మాటలు చెప్పి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ తిరిగి పార్లమెంట్ ఎన్నికల్లో సైతం అదే మాట మాట్లాడుతున్నారని రైతులు గమనించి కాంగ్రెస్ పార్టీ నాయకు లకు బుద్ధి చెప్పాలని తాజా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని జయ్యారం గుడిపల్లి గ్రామాల్లో కొను గోలు కేంద్రాలను పరిశీలించారు. రైతులతో కలిసిపార్లమెంట్ ఎన్నికల ప్రచారం చేశారు. అధికారం చేపట్టి 5 నెలలు ఐన ఇంతవరకు రైతుబంధు, రుణ మాఫీ జరగలేదని రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు .రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని రైతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, టిఆర్ఎస్ నాయకులు చింతకింది సత్యనారాయణ, కొప్పు రాజేశం,ఐలేష్ యాదవ్, పున్నం సాగర్, కాసర్ల ఆశాలు రాజేందర్, మదన్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి ..... ఆదివారం మండలంలోని జయ్యారం గుడిపల్లి గ్రామాల్లో కొను గోలు కేంద్రాలను పరిశీలించారు. రైతులతో కలిసిపార్లమెంట్ ఎన్నికల ప్రచారం చేశారు. అధికారం చేపట్టి 5 నెలలు ఐన ఇంత వరకు రైతుబంధు, రుణమాఫీ జరగలేదని రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని రైతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, టిఆర్ఎస్ నాయకులు చింతకింది యాదవ్, పున్నం సాగర్, కాసర్ల ఆశాలు రాజేందర్, మదన్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు

# పోలింగ్ బూత్ లలో ఇంటింటా ప్రచారం నిర్వహించిన కటకం లోకేష్



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :**కరీంనగర్ పట్టణం సుభాష్ నగర్ బుట్టి రాజారాం కాలనీ పరిదిలోని 376, 377, 378, 379, 380 పోలింగ్ లలో ఆదివారం రోజున కాంటెస్టెడ్ కార్పొరేటర్, బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక బిజేపి శ్రేణులతో కలసి కటకం లోకేష్ ఇంటింట ప్రచారాన్ని చేపట్టారు. బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఒక్కరినీ కటకం లోకేష్ ఈ సందర్భంగా అభ్యర్థించారు. పదేళ్ళ బిజెపి మోదీ ప్రభుత్వ పాలన పై ప్రజలంతా పూర్తి విశ్వాసం నమ్మకం వ్యక్తం చేస్తున్నారని తిరిగి బిజెపి ప్రభుత్వమే కేంద్రం లో బిజెపి ఉండాలనే భావన పజల్లో ఉందన్నారు. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ అభివృద్ధి సాధకుడని, పార్లమెంటు నియోజకాబివృద్ధి బండి సంజయ్, బిజెపి ప్రభుత్వం తోనే సాధ్యామన్నారు. జరుగబోయే ఎన్నికల్లో బండి సంజయ్ కుమార్ నీ భారీ మెజారిటీతో గెలిపించాలని, మే 13న కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పోలింగ్ బూత్ బాధ్యులు, నిఖిల్, ప్రణయ్, అవినాష్, సందీప్, వంశీ, ప్రేమ్, మహేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు సమావేశాన్ని విజయవంతం చేద్దాం



**ముస్తాబాద్ ఏప్రిల్ 28 ( జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలోని నేడుజరగబోయే కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం లో ముస్తాబాద్ మండలానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు సమావేశాన్ని విజయవంతం చేయాలని ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామంలో ముఖ్య అతిథిగా హాజరైన చక్రధర్ రెడ్డి కార్యకర్తలకు సభను విజయవంతం చేయాలని కోరారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకొని పార్లమెంటుకు పంపినటువంటి బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని అన్నారు, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సైనికుల్లాగా పనిచేసి పార్టీ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు, కార్యక్రమంలో లింగంపల్లి ఎల్లా గౌడ్, చిట్లిని అంజన్ రావు, కలకొండ కిషన్ రావు , కొండంరాజిరెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# బిఎస్ పి పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరిన వాసాల రామస్వామి దంపతులు



**జమ్మికుంట, ఏప్రిల్ 28 (జనం సాక్షి):** బి ఎస్ పి పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వాసాల రామస్వామి , అతని సతీ మణి తనుగుల ఎం పి టి సి వాసాల నిరోషా రామస్వామి అలాగే అతని అనుచరులు బి ఎస్ పి పార్టీ కి రాజీ నామా చేసి ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు ,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి బల్మూరి వెంకట్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వాసాల రామస్వామితో పాటు బి ఎస్ పి పార్టీకి రాజీనా మా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు జమ్మికుంట, వీణవంక బి ఎస్ పి పార్టీ మండల అధ్యక్షులు పంజాల దిలీప్ గౌడ్ , కొంగల కుమార్ యాదవులు ,జిల్లా కార్యదర్శి పుల్లాల నరేష్ జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు మేకమళ్ళ వెంకటేష్ ,మండల ముఖ్య నాయకులు సమిండ్ల సురేందర్ ,లద్దునూరి మధు ,కాసుల పవన్, శనిగరపు కుమార్ , అలాగే తనుగుల బి ఆర్ ఎస్ పార్టీ నుంచి జెక్కె రాజేష్ గౌడ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.